నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి









మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శుక్రవారం 19 జూలై 2024 పేజీలు 8


# అందోల్‌లో... రుణమాఫీ సంబురాలు

## మంత్రి దామోదర్ రాజనర్సింహతో కలిసి రైతులు తమ ఆనందాన్ని పంచుకున్నారు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; రైతు రుణమాఫీ - 2024 నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో సంగారెడ్డి జిల్లా, ఆందోల్ నియోజకవర్గం, డాకూరు గ్రామం లో ఏర్పాటు చేసిన రైతు వేదిక నుండి రాష్ట వైద్య, ఆరోగ్య , కుటుంబ సంక్షేమ ,సైన్స్ అండ్ టెక్నాలజి శాఖల మంత్రి దామోదర్ రాజానర్సింహా, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు లు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డాకూరు గ్రామం లోనీ రైతులు శివయ్య, లక్ష్మమ్మ గార్ల తో మాట్లాడారు.రైతులు మాట్లాడుతూ...రైతు ఋణ మాఫీ చాలా సంతోషం గా ఉందన్నారు. తమ న్యాయకత్వంలో రాష్ట ప్రజలు సంతోషం గా ఉన్నారని తెలిపారు. ఆందోల్ నియోజకవర్గం లో రైతు రుణమాఫీ సంబరాలు అంబరాన్ని అంటాయి. రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లువరించింది.

వివరాలు 2లో



## దేశంలోనే చారిత్రాత్మకం
# రైతు రుణమాఫీ

- ఒకే విడతలో 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ
- ఆరు గ్యారంటీల అమలే ప్రథమ ప్రాధాన్యత
- రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- సోలక్ పల్లి గ్రామంలో రైతు రుణమాఫీ సంబరాలు
- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



వివరాలు 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వం...
# రైతు ప్రభుత్వం

జిల్లాలో 279.62 కోట్లు రుణమాఫీ
రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



అందోల్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీకి కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం ఆందోల్ మండలం డాకూర్ రైతు వేదిక లో నిర్వహించినరుణమాఫీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హజరై ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో 48 వేల రైతు కుటుంబాలకు రూ.279.62 కోట్లు రుణమాఫీ జరుగుతుందన్నారు.

వివరాలు 2లో

# అర్హులైన రైతుకు రుణమాఫీ

- బ్యాంకర్లు వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు
- వ్యవసాయ సహకార సంఘాల ద్వారా జరిగే రుణమాఫీ వివరాలను అందించాలి
- బ్యాంకుల రద్దీని దృష్టిలో పెట్టుకొని బ్యాంక్ మేనేజర్లు సమన్వయంగా వ్యవహరించాలి.
- రైతు రుణమాఫీ పై బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ రివ్యూ

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



వివరాలు 2లో

## తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం చేపట్టిన రైతు రుణ మాఫీ
## జమ అయ్యే ఋణం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండ చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; తెలంగాణా రాష్ట ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం చేపట్టిన రైతు రుణ మాఫీ ద్వార జమ అయ్యే ఋణం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండ నేరుగా రైతులకు చేరేలా బ్యాంకర్లు, మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.గురువారము వీడియో కాన్ఫరెన్సు హాలు లో రైతుల రుణమాఫీ పై బ్యాంకర్ల తో కోఆర్డినేషన్ సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతగా వేల కోట్ల రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తునట్లు అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్ట కుండ వారి కాతాలో జమ అయిన రుణమాఫీ రూపాయలను నేరుగా రైతులకే అందేటట్లు చూడాలన్నారు.జిల్లా లో 51167 మంది రైతులకు గాను 279.62 కోట్ల రూపాయలు రైతులకు రుణ మాఫీ లభించనుందని పేర్కొన్నారు.ప్రభుత్వం అందజేస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్ట కుండ వారి కాతాలో జమ అయిన రుణమాఫీ రూపాయలను నేరుగా రైతులకే అందేటట్లు చూడాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి రైతు వేదికలో రైతుల యొక్క లిస్టు డిస్ప్లే చేయాలన్నారు. ప్రతి గ్రామా పంచాయతి లో కూడా రైతులకు సంబంధించి వివరాలతో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేయాలనీ వ్యవసాయ అధికారికి ఆదేశించారు.

సూర్య

శుక్రవారం 19 జూలై 2024

# అందోల్‌ల్లో... రుణమాఫీ సంబురాలు



మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడు తూ తెలంగాణ చరిత్రలో ఈరోజు చారిత్రాకు ఘైన రోజు అన్నారు. పేదవానికి అభివృద్ధి పలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యంఅన్నారు.సుమారు 51 ఖాతాలు,48 వేల కుటుంబాలకు లబ్ధి చేకూర నుందన్నారు.అందులో నియోజకవర్గంలో 20వేల పైచిలుకు రైతులకు 107 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందన్నారు.ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని ఆగస్టు 15 కి ముందే రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి తీరుతామన్నారు.జిల్లా లో ఉండే రైతులందరికీ రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ ఉంటుందని, తేది.12-12- 2018 తేదీన లేదా ఆ తరువాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు మరియు తేది. 09-12-2023 నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రైతులకు రుణం భారం కాకూదని, ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఇచ్చే అధిక ప్రాధాన్యతే రుణ మాఫీ కార్యక్రమమని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, ఇతర రుణాలకు రుణమాఫీ వర్తించదని, అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ వర్తింపచేయాలని సూచించారు.రైతు రుణమాఫీ అనేది రైతులకు పండగ లాంటిదని ,రైతులకు రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం గొప్పనిర్ణయం తీసుకుందని అన్నారు. మొదటి విడతలో ఒక లక్ష రూపాయలు రుణమాఫీ రైతు ఖాతాలో జమ అవుతుందని అన్నారు. మీ రుణం జీరో అవుతుందనీ అన్నారు. రైతులు రుణమాఫీ కాలేదని అధైర్య పడవద్దు అని రెండో విడత, మూడో విడత లో రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అండగా ఉండి సలహాలు అందించి రుణమాఫీ పథకంలో అర్హత కలిగిన ప్రతి రైతు లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వర్షాలు కురుస్తున్నందున వ్యవసాయం చేసే రైతులు రుణాల కోసం రెన్యువల్ చేసుకోవాలన్నారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి జిల్లా వ్యవసాయ , మండల వ్యవసాయ అధికారులు అందుబాటులోఉంటారన్నారు.వ్యవసాయం దండగ కాదని ఒక పండగని మంత్రి అన్నారు. ఈరోజు రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందన్నరు.రైతులు మంత్రివర్యుల తో కలిసి తన ఆనందాన్ని పంచుకున్నారు.ట్రైనీ కలెక్టర్ మనోజ్. జిల్లా ఇంచార్జి వ్యవసాయ అధికారి అంబికా సోనీ , జడ్పీసీఈఓ జానకిరాంరెడ్డి. ఆర్ డి ఓ పాండు, వ్యవసాయధికారులు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# దేశంలోనే చారిత్రాత్మకం రైతు రుణమాఫీ

మొదటిపేజీ తరువాయి...

జిన్నారం మేజర్ న్యూస్:దేశం లోనే మొట్టమొదటిసారిగా రైతుల సంక్షేమం కోసం ఒకే విడతలో 31 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా రైతు రుణమాఫీ ప్రక్రియలో మొదటి విడతలో లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేసిన శుభసందర్భంగా గురువారం సాయంత్రం జిన్నారం మండలం సొలక్ పల్లి గ్రామ పరిధిలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సంబరాల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం రుణమాఫీ పొందిన రైతులకు మిఠాయిలు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీకి అనుగుణంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 31 వేల కోట్ల రూపాయల వ్యవసాయ రుణాలను మాఫీ చేయడం జరిగిందని తెలిపారు.ఆగస్టు నెలాఖరులోపు రెండు లక్షల రూపాయల లోపు రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ అంశాన్ని గడపగడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. మొదట విడతలో పటాన్చెరు నియోజకవర్గ



వ్యాప్తంగా ఏడు క్లస్టర్ల పరిధిలోని 2843 రైతులకు లక్ష రూపాయల రూపు రుణాలు మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. రుణమాఫీ ప్రక్రియ అనంతరం తిరిగి రుణాలను అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు ఇంట సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం మధు, గాలి అనిల్ కుమార్, ప్రభాకర్, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, విజయ్ కుమార్, వడ్డే కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, వ్యవసాయ శాఖ అధికారులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం... రైతు ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి...

అందోలు లో 20 వేల మంది రైతు కుటుంబాలకు రూ.107 కోట్ల రుణమాఫీ వచ్చిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన విధంగా ఇచ్చిన వాగ్దానం ప్రకారం రుణమాఫీ చేస్తున్నామన్నారు. మరో 10 రోజుల్లో 1.50 లక్షల మాఫీ, ఆగస్టు 15 లోపు రూ.2 లక్షల మాఫీ చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 31 వేల కోట్లు రుణమాఫీ రైతులకు జరుగుతుందన్నారు.

రైతులకు రుణమాఫీ చేసేందుకు అహర్నిశలు కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల సంక్షేమం, రైతు భద్రత, రాష్ట్ర అభివృద్ధిపై ఇకముందు దృష్టి సారిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి పథంలోకి వచ్చేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం రైతులు శివయ్య, లచ్చమ్మలతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడించారు. అంతకుముందు రైతు వేదిక ముందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, అడిషనల్ కలెక్టర్ మనోజ్, ఆర్డీవో పాండు, జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, వ్యవసాయ ఏడిఏ అరుణ, తహసిల్దార్ భాస్కర్ కుమార్, ఏవో విజయ రత్న, అక్సాని పల్లి పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పద్మనాభరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, మాజీ ఎంపిటిసి కళాలి రమేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, డాకూరి శంకర్, కోరబోయిన నాగరాజు, కోఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, నాయకులు డాకూరి వెంకటేశం, పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, చింతకుంట శివ, కొత్త శ్రీనివాస్, అజయ్, సంజీవయ్య, జగన్మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన రైతుకు రుణమాఫీ

మొదటిపేజీ తరువాయి...

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీ పై బ్యాంకు కంట్రోలర్స్ బ్యాంకు మేనేజర్ తో గూగుల్ మీట్ సమీక్ష నిర్వహించి జిల్లాలో ఉన్న రైతు రుణాల వివరాలు బ్యాంకుల వారీగా, వ్యవసాయ సహకార సంఘాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు.

ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మొదటి విడత కింద మన జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న45 వేల 882 మంది రైతుల241.82 కోట్ల రూపాయల రుణాల సొమ్మును ప్రభుత్వం ఈ రోజు జమ చేస్తుందని, సంబంధిత రైతులకు రైతు రుణమాఫీ సొమ్ము చేరేలా బ్యాంకులు వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.మొదటి దశలో జరుగుతున్న రుణమాఫీ లబ్ధిదారుల జాబితా, పూర్తి స్థాయి లబ్ధిదారుల జాబితాతో లీడ్ బ్యాంకు మేనేజర్ బ్యాంకు వారీగా రీకన్సైల్ చేయాలని, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు పూర్తి స్థాయిలో బ్యాంకులు సమాచారం అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. 12-12-2018 తేదీన లేదా ఆ తర్వాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు 09.12.2023 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని, వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకుల ద్వారా రైతులు చేసిన రుణాలను సైతం ప్రభుత్వం మాఫీ చేస్తుందని, ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ సొమ్ము వినియోగం పై, ఫెయిల్డ్ ట్రాన్సాక్షన్ వివరాలు ప్రతిరోజు రిపోర్టును అధికారులు అందజేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ తరపున సీనియర్ అధికారిని జిల్లాలో రుణమాఫీ గురించి వివరాలు అధికారిగా కేటాయించి ప్రభుత్వం విడుదల చేసిన సొమ్ము సాఫీగా రైతులకు చేరేలా చూడాలని, ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి రుణమాఫీకి సంబంధిత వచ్చే ఫిర్యాదులను 30 రోజులలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ ఎల్ డి ఎం, నరసింహమూర్తి, బ్యాంకు కంట్రోలర్స్ బ్యాంక్ మేనేజర్లు కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.



# హరీష్ రావు.. దమ్ముంటే రాజీనామా చేయాలి

- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు..
- మండలంలో పర్యటించిన రోహిత్ రావు

పాపన్నపేట మేజర్ న్యూస్: రైతు రుణమాఫీ చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామా చేస్తానని సవాల్ విసిరాడని.. దమ్ముంటే సవాల్ ను స్వీకరించి రాజీనామా చేయాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సవాల్ విసిరారు. మండల పరిధిలోని బాచారం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరి చొప్పున రూ.25 వేలు బుధవారం గ్రామానికి వెళ్లి వారిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో భాగంగానే రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. 10 ఏళ్లు పాలన చేసిన బీఆర్ఎస్ దొంగలు రాష్ట్రాన్ని దోచుకుని వెళ్లడంతో పూర్తిగా అప్పుల మయమైందన్నారు. ఆ దొంగలే రైతులను ప్రక్కదోవ పట్టించే విధంగా రెచ్చగొడుతున్నారన్నారు. ఈ దొంగలను తరిమి తరిమి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం రేషన్ కార్డు లేని వారికి కూడా రుణమాఫీ చేస్తుందన్నారు. ఒకే కుటుంబంలో భార్యా భర్తలకు రుణాలు ఉన్న మాఫీ అవుతాయన్నారు. రైతులకు 24 గంటల కరెంటు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పటికీ కొందరు కరెంటు అధికారులు బీఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కై కరెంటు కోతలు విధిస్తున్నారన్నారు. ఇలాంటి అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు 18 వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు రూ.లక్ష లోపు రుణమాఫీ కాగానే ప్రతి గ్రామాలలో రైతులు సంబరాలు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ హయంలో రైతు రుణమాఫీ నాలుగు విడతలుగా చేసి రైతులను అప్పుల పాలు చేసిందన్నారు. 2004లో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో, నేడు రేవంత్ రెడ్డి హయంలోనే పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఆయన వెంట కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు ప్రశాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోవింద నాయక్, మండల నాయకులు ఆకుల శ్రీనివాస్, నరేందర్ గౌడ్, గౌస్ పాషా, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో ఉండేలా తీర్చిదిద్దాం

ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది
నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో ఉండేలా తీర్చిదిద్దామని ఎన్నికలలో ఇచ్చిన హామీకి కట్టుబడిగా మొదటి విడతగా 1 లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు లక్ష రుణమాఫీ చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి నర్సాపూర్ ప్రధాన కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టిపీసీసీ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, లు మాట్లాడుతూ ఆనాడు రాహుల్ గాంధీ వరంగల్ లో రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీకి కట్టుబడిగా మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రైతు రుణమాఫీ చేయడం జరుగుతుందని తుక్కుగూడ సభలో సోనియా గాంధీ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రం అనేక విధాలుగా నష్టపోయిందని ఇకముందు రాష్ట్రం సుభీక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన 6 గ్యారెంటీలను మేం ప్రకటిస్తున్నామని ఎన్నికల హామీలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్కొక్కటిగా హామీలు నెరవేర్చుకుంటూ అన్ని పథకాలను కచ్చితంగా అమలు చేసి తీరుతాం అని అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి అన్నటుగా గుజరాత్ మోడల్ అనే కాకుండా తెలంగాణ మోడల్ భారతదేశం మొత్తం మారుమోగేలా తెలంగాణ రాష్ట్రాన్ని చేస్తామని మాట ఇచ్చినట్టుగా చేసి చూపిస్తున్నారని రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు . నర్సాపూర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అరగంట పాటు కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు సువాసిని రెడ్డి రవీందర్ రెడ్డి సుధీర్ రెడ్డి బండారి గంగాధర్ శ్రీనివాస్ గుప్తా మల్లేశం ఆంజనేయులు గౌడ్ సురేష్ నాయక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది.. హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలి



పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ : ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని శివాయపల్లి గ్రామ శివారులోని రైతు వేదికలో నిర్వహించిన రైతు రుణ మాఫీ విడుదల సంబరాల్లో పాల్గొని ప్రసంగించారు అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు సాయంత్రం వరకు రైతులందరికీ లక్ష రూపాయలు రుణమాఫీ జరుగుతుందని.. ఆగస్టు 15వ తేదీలోపు ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు.. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం పెద్ద ఎత్తున రుణమాఫీకి సిద్ధపడింది అన్నారు హరీష్ రావు ఇచ్చిన మాట ప్రకారం రాజీనామాకు సిద్ధంగా ఉండాలన్నారు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి టిఆర్ఎస్ కు మింగుడు పడడం లేదన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు.. సురేందర్ రెడ్డి. నారా గౌడ్ అలుగుల సత్యనారాయణ.. వేణుగోపాల్ గౌడ్. ఆర్యన్ సంతోష్ కుమార్.. దాచ సంగమేశ్వర్.. రాజేందర్ గౌడ్.. బాసాడ రాజు.. చిలకముక్కు నరేష్ బక్కారెడ్డి అంజిరెడ్డి రామావత్ రాజు అధిక సంఖ్యలో ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు సంవత్సరాల పిల్లలను అంగన్ వాడిలో చేర్పించాలి




హుస్నాబాద్, మేజర్ న్యూస్ : పట్టణంలోని టీచర్స్ కాలనీలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం హుస్నాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ జయమ్మ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు సంవత్సరముల నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని, పిల్లలకు మెరుగైన ఈసీసీ విద్యా విధానాన్ని, పిల్లలకు పౌష్టికరమైన ఆహారాన్ని అందిస్తామని, ఇంటింటికి తిరుగుతూ పిల్లల తల్లిదండ్రులకు తెలియజేశారు. గర్భవతులు, బాలింతలు మీ పరిధిలోగల అంగన్వాడీ సెంటర్లలో ఇచ్చే కోడిగుడ్లు, పప్పు, బియ్యాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, బొజ్జ హరీష్, మున్సిపల్ పట్టణ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# పేదరికం బాలికల చదువుకు ఆటంకం కాకూడదు

కస్తూరిబా బాలిక పాఠశాలలో చేరిన బాలిక.
డి.అంజయ్య విశ్రాంత మండల విద్యాధికారి.



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం సిద్దాపూర్ కాలనీలోని కస్తూరిబా బాలిక పాఠశాలలో బడి మానివేసిన 8వ తరగతి బాలికను చేర్పించడం జరిగింది. బుషిగారి భువనేశ్వరి వయస్సు 13 సంవత్సరాలు, తండ్రి గుండప్ప, తల్లి శోభ గ్రామం దుద్దెడ, వట్టిపల్లి మండలం బాలిక పాఠశాల మానివేసి వ్యవసాయ పనులు చేస్తుందని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రుద్రప్ప, విశ్రాంత మండల విద్యాధికారి అంజయ్యకు సమాచారం ఇవ్వడం జరిగింది. బాలిక తల్లిదండ్రులతో మరియు బాలిక భువనేశ్వరితో మాట్లాడి ఇరువురికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. గ్రామంలో 8వ తరగతి లేకపోవడం వలన, పేదరికం వలన, బాలికల చదువు విలువ తెలువకపోవడం వలన, 7వ తరగతి చదివి పాఠశాల మానివేసి తల్లిదండ్రులకు సహాయంగా వ్యవసాయ పనులు చేస్తుంది. విశ్రాంత మండల విద్యాధికారి జిల్లా సమగ్ర శిక్ష బాలికల అధికారులైన సుప్రియకు, మాధవికి విషయం తెలిపి సదాశివపేట కేజీబీవీ పాఠశాలలో 8వ తరగతిలో చేర్పించడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా బాలికల అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి లలిత మండల విద్యాధికారి శంకర్ సిఆర్పి రాజేశ్వర్ పాల్గొన్నారు.

# జాలపల్లిలో ఘనంగా మొహరం వేడుకలు

మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో బుధవారం కుల మతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పీరీలను సవారీలు గ్రామంలో వాడవాడలా ఊరేగింపుగా తీసుకువెళ్లారు. గ్రామంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పీరీలకు దట్టీలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కులమతాలకతీతంగా గ్రామస్తులు పాల్గొన్నారు.



# కార్యసాధకుడు రేవంత్ రెడ్డి

- రుణమాఫీతో రైతులకు మేలు
- వ్యవసాయం మరింత బలపడుతుంది
- సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు
- డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి



కొండపాక మేజర్ న్యూస్ : అనేక సంవత్సరాలుగా రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న రాష్ట్ర రైతాంగం కన్న కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా కొండపాక మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ సిటీ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... రైతు రుణమాఫీ ఎన్నికల హామీగా చెప్పిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అతి తక్కువజు సమయంలో ఏక కాలంలో రుణమాఫీని పూర్తి చేయడం దేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లికించదగినదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన ఆరు గ్యారెంటీలను సమర్థవంతంగా ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. రైతు బాగుపడితే రాజ్యం బాగుపడుతుంది అని నమ్మిన రైతు సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని అన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతన్నలకు రుణమాఫీతో ఊరట కలిగించి వ్యవసాయానికి పునః రుజ్జీవం పోశారనీ అన్నారు. అసాధ్యాలను సుసాధ్యం చేసే కార్యసాధకుడు సి.ఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. డి.సి.సి.బి ద్వారా ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ రంగాన్ని మరింత పటిష్టం చేస్తామని అన్నారు. అతి తక్కువ వడ్డీ రేట్లతో రైతులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. రుణమాఫీ మంజూరై లబ్ధి పొందనున్న రైతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కొండపాక మండలం తాహసిల్దార్ దిలీప్ నాయక్, ఎం.పీ.డీ.వో వెంకటేశ్వర్లు, తాజా మాజీ ఎం.పీ.పీ మంచాల అనసూయ కనకరాములు, మండల వ్యవసాయ అధికారులు ప్రియదర్శని, ఏఈఓ లు మౌనిక, విష్ణు, రమ్య, పి.ఎ.సి.ఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, డైరెక్టర్లు బూరుగుల సురేందర్ రావు, నరసింహచారి, కొండపాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు , ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాయికోడ్‌లో రైతు రుణమాఫీ కావడంతో సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రైతు రుణమాఫీ కావడంతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు కార్యకర్తలు అభిమానులు సంబరాలు చేసుకున్నారు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణ రెండు లక్షల రుణమాఫీ చేస్తానని వాగ్దానం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు మరియు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు మరియు రాష్ట్ర తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు మరియు ధన్యవాదాలు తెలిపారు మరియు మండల కేంద్రమైన రాయికోడ్ లో రైతు వేదిక లో నిర్వహించిన వీడియో కాన్ఫిడెన్స్ లో పలువురు ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు రైతుల కళ్ళల్లో ఆనందం వెలువరించిందని ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ గారితో రైతులు కలిసి ఆనందం పంచుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# భారతీయ వైమానిక దళంతో గీతం అవగాహన

**అర్హులైన విద్యార్థులకు రాయితీ.**
**పైసీట్లు – పరిశోధనల్లో గీతమ్ కు చేయూత**





పటాన్ చెరు మేజర్ న్యూస్ ; భారతీయ వైమానిక దళం (ఇండియన్ ఎయిర్ ఫోర్స్- ఐవిఎఫ్) లో పనిచేసే వారి పిల్లల విద్యకు మద్దతుగా గురువారం నాడు భారత వాయుసేనతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఐదేళ్ల పాటు అమలులో ఉండే ఈ ఒప్పందం ప్రకారం, అర్హులైన విద్యార్థుల విద్యకు వివిధ రాయితీలను గీతం కల్పించడంతో పాటు గీతం చేపట్టే పరిశోధనలకు ఐఏఎఫ్ సహాయ సహకారాలను అందించనుంది. ఈ ఒప్పందం ప్రకారం, భారత వైమానిక దళ సిబ్బంది యొక్క వితంతువులు / పిల్లల కోసం నీట్ యూజ్ ద్వారా ప్రవేశాలతో ఒక మెడికల్ (ఎంబీబీఎస్) సీటు కేటాయిస్తోంది. దీనికి అదనంగా, బీటెక్ ప్రోగ్రామ్ లో అర్హత ఉన్న విద్యార్థులకు ఎనిమిది ఇంజనీరింగ్ సీట్లు కేటాయించి, ప్రతిభ ఆధారంగా 50 శాతం వరకు ట్యూషన్ ఫీజులో రాయితీ కల్పిస్తున్నారు. పైన పేర్కొన్న రాయితీలతో పాటు, ఐఎఎఫ్ సిబ్బంది యొక్క వితంతువులు /పిల్లల కోసం కోర్ ఇంజనీరింగ్ బ్రాంచీలలో 20 సీట్లలో ప్రాధాన్యతా ప్రవేశాలను విశ్వవిద్యాలయ యాజమాన్యం పరిగణనలోకి తీసుకోనుంది. ఇవేగాక, గీతమ్ లో అందుబాటులో ఉన్న ఉపకార వేతనాల (స్కాలర్ షిప్) కోసం కూడా వారు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఈ అవగాహనా ఒప్పందంపై ఎయిర్ వెస్ట్ మార్షల్ రాజీవ్ శర్మ, గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి. ప్రొఫెసర్ డీ.ఎస్.రావు సంతకాలు చేయగా, ఎయిర్ కమొడోర్ పంకజ్ జైన్, గ్రూప్ కెప్టెన్ (ఎడ్యుకేషన్) రచనా జోషి, గీతం కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ సీ.ఆర్. శాస్త్రులు సాక్షులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రాజీవ్ శర్మ మాట్లాడుతూ, గీతం విశ్వవిద్యాలయం అంతర్ నిభాగ, పరిశోధన-ఆధారిత విద్యా వాతావరణాన్ని ప్రోత్సహిస్తోందని ప్రశంసించడమే గాక, ఈ భాగస్వామ్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. భారతీయ వాయుసేనలో చేరడాన్ని విద్యార్థులు ఒక కెరీర్ ఎంపికగా పరిగణించాలని సూచించారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్. అఖిలేష్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. దాదాపు 25 నుంది అధికారులతో కూడిన ఐఏఎఫ్ బృందం, సలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ అవగాహన. ఒప్పందంపై సంతకం చేసే కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# సైబర్ నేరస్తులతో జాగ్రత్తగా ఉండాలి : సిపి అనురాధ

**రుణమాఫీ విషయంలో ఎలాంటి మెసేజ్లు ఫైల్స్ ఓపెన్ చేయరాదు.**
**సమస్య ఉంటే నేరుగా బ్యాంకుకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడాలి.**

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్థులు ఎదో బ్యాంకు పేరిట వాట్సాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు మరియు పిక్చర్ బ్యాంకు లోగో తో వాట్స్ యాప్ లో ఏపికె ఫైల్స్ పంపిస్తున్నారనీ, దీన్ని ప్రెస్ చేస్తే చేసిన వారి వాట్సప్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుందన్నారు. అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మరియు ప్రతి గ్రూప్ నకు మెసేజ్ వెళ్ళున్నదనీ, దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే/ఫోన్ పే మరియు యూపీఐ ద్వారా డబ్బులు దోచేస్తారనీ సిపి అనురాధ గురువారం రోజున పత్రికా ప్రకటన లో తెలిపారు. ట్రెండింగ్ లో వున్న టాపిక్(ఋణ మాఫీ) ద్వారా ఏపీకే ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారనీ అన్నారు. ఏదయినా ఏపికె ఫైల్స్ వస్తే ఎవరూ ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదన్నారు. వాట్స్ యాప్ పనిచేయకుంటే వెంటనే తరిగి రిఇన్స్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ లో రిపోర్ట్ చెయ్యాలన్నారు.



ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చేయాలని లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.సైబర్ క్రైమ్.గౌట్.ఇన్ కు మెయిల్ చేయాలని తెలిపారు.

# శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం




జిన్నారం మేజర్ న్యూస్:శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా వనమోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గురువారం నాడు నిర్వహించిన వనమోహోత్సవ కార్యక్రమంలో భాగంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో విద్యార్థులతో పాఠశాల అధ్యాపకులు కలిసి మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతిఒక్కరు ఒకొక్క మొక్కను పాఠశాలకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొత్వాల్ హరికృష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వెలువడుతున్న కాలుష్యం నుండి మనం విముక్తి పొందడానికి భావి తరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని ఆయన సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి విద్యార్థులకు మొక్కలు ఎలా నాటాలి, వాటి అవశ్యకత ఏంటి, వాటి ఉపయోగాలు ఏంటి అని వాళ్ళకు తెలియచేయడం జరిగింది. అలాగే విద్యార్థుల చేతుల మీదుగా మొక్కలు నాటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణ మాఫీ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి







సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతురూణమాఫీ ప్రక్రియ మొదటి విడతలో 1లక్ష రూపాయల లోపూ లోన్ తీసుకున్న రైతు రూణాల మాఫీ ప్రక్రియ వేగంగా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి బ్యాంకు అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో గల వివిద బ్యాంకు అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 53, 128 రైతుల ఖాతాల్లో 1లక్షరూపాయల రూణ మాఫీ అవుతుందని తెలిపారు. ఈ రుణమాఫీ 12 డిసెంబర్ 2018 నుండి 9 డిసెంబర్ 2023 మద్య కాలంలో తీసుకున్న రైతులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. రైతులు గాబారా పడకుండా ప్రతి మండల కేంద్రాలలో గ్రీవెన్స్ రిట్రెసల్ సెంటర్ ఏర్పాటు చెస్తున్నట్లు అందులో ఏఓ, ఏఈఓ లు సెంటర్ లలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వివరాలను అందిస్తారన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రేషన్ కార్డు కుటుంబంలో ఉన్న సభ్యుల గుర్తింపు కోరకు మాత్రమే. కాని రేషన్ కార్డు లేని ఈ రుణమాఫీ కి అర్హులైన రైతుల పాస్ బుక్ ఆధారంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి వారి వివరాలను సేకరించాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు. ఏ నెల 18 న సాయంత్రం మొదలుకుని రోజు వారిగా బ్యాంకు లో రూణాలు మాఫీ అయిన వివరాలను సేకరించి తనకు అందివ్వాలని ఎల్డిఎం కి తెలిపారు. బ్యాంకు ల వద్ద రైతులు ఆందోళనకు గురికాకుండా క్రమశిక్షణ పాటించడం కోసం పోలిస్ బందోబస్తు మరియు పోలిస్ పికెటింగ్ ఏర్పాటు చెయ్యాలన్నారు. రైతులు సమ్యయనం పాటించీ ప్రతి బ్యాంకు అధికారులను కలిసి క్రాప్ లోన్ రిన్వెల్ చేసుకునేందుకు బ్యాంకు అధికారులకు సహకరించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకు అధికారులకు సహకారం అందించాలని, ఎలాంటి సమస్యలు ఎదురైన జిల్లా అగ్రికల్చర్ అధికారి, ఎల్డీఎం అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అందరూ అధికారుల సమన్వయం పాటించి లక్ష రైతు రుణమాఫీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం హరిబాబు, డిఎఓ మహేష్, యుబిఐ, ఎపిజీవిబి ఆర్ ఎంలు వికాస్ ఉదయ్ కిరణ్, మెదక్ డిసిసిబి డిజిఎం విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని మంత్రి

## పొన్నం ప్రభాకర్ కార్యాలయంలో వినతి.



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎల్ఏ కార్యాలయంలో వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హుస్నాబాద్ ఎంఎల్ఏ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆఫీసులో గురువారం పిఏ కళ్యాణ్ కు వినతి పత్రం అందజేసినట్లు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేళ్ల శ్రీలత తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు 9 రోజుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ఫిబ్రవరి 9న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఎమ్మెల్యేల కార్యాలయంలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆశా వర్కర్స్ గత 19 సంవత్సరాలుగా కనీస వేతనానికి నోచుకోకుండా అనేక పని భారంతో కాలమెల్లదిస్తున్నారని మాకు ఏ ప్రభుత్వం కూడా సరైన న్యాయం చేయలేకపోవడం వల్ల ఈరోజు ఎమ్మెల్యేలను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నామన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశా కార్యకర్తలకు ఇచ్చిన ఎన్నికల హామీలు నెరవేర్చి కనీస వేతనం ఫిక్స్ వేతనం 18,000 నిర్ణయించి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఇన్సూరెన్స్ 50 లక్షలు,పెన్షన్ రూ. 10వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం 5 లక్షలు,పెండింగ్లో రిజిస్టర్ బుక్కులు ,యూనిఫామ్స్, గతంలో పెరిగిన జీతాల ఏరియర్స్, లెప్రసీ పోలియో టీకా, ఎలక్షన్ డ్యూటీ బిల్లులు , ఎగ్జామ్స్ సందర్భంగా పని చేసిన బిల్లులు,తదితర సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నాగేల్లి పద్మ జిల్లా సహాయ కార్యదర్శి శ్యామల ప్రియాంకతో పాటు చిగురు మామిడి, సైదాపూర్ మండలాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివ పంచాక్షరి జప యజ్ఞంలో జన సందోహం





సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట వీరశైవ సమాజం చౌకీమట్టం శ్రీ కాశి జ్ఞాన సింహాసనాదీశ్వర 1008 జగద్గురువులు డాక్టర్ చంద్రశేఖరశివాచార్య మహాస్వామి సాన్నిధ్యమున నిర్వహించబడుతున్న సామూహిక ఇష్ట లింగార్చన మరియు శివ పంచాక్షరి మహా మంత్ర కోటి జపయజ్ఞం ప్రవచన అమృత కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు ఉదయము ఇష్ట లింగార్చనలు మరియు జప యజ్ఞం సాయంకాలము ప్రవచన కార్యక్రమంలో రోజురోజుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారు. సాయంకాలము ప్రవచన కార్యక్రమంలో ష.బ్ర 108 శ్రీ సోమలింగ శివాచార్య మహాస్వామి వారు ధార్మిక సందేశంలో భాగంగా ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రము ఎంతో గొప్పదని ఒకమారు పలికిన యముడు దరిచేరోడు, మనశ్శాంతి ఆధ్యాత్మిక చింతన అన్ని కలుగుతాయని వారు అన్నారు. ప్రవచన కర్తగా పాల్గొన్న డాక్టర్ మహంతయ్య స్వామి వీరశైవ ధర్మం ఎంతో గొప్పదని అందులో ఇష్ట లింగం ధారణ గొప్ప అవకాశం అని సందేశాన్ని అందించారు. మరో వక్త నల్ల బసవరాజ్ మాట్లాడుతూ ప్రతి మనిషికి దైవచింతన అవసరమని జపత పాలు ఎంతో ముక్తిని అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యక్షులు చీలా మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం మరియు కార్యవర్గ సభ్యులు కార్యక్రమానికి విచ్చేసినటువంటి శివాచార్య మహా స్వాములను మరియు భక్తులను జగద్గురువు గారి సమక్షంలో సన్మానం చేయడం జరిగింది. సమాజంలో భక్తిని మరింత పెంపొందించేందుకు ఇలాంటి ఆధ్యాత్మిక మైనటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అవసరమని భక్తులు కార్యక్రమ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.

# వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రైతులు



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని రైతు వేదిక లో గురువారం రోజున రైతు రుణమాఫీ నిధుల విడుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన రైతులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రెండు లక్షలు రుణం ఉన్న కుటుంబాలకు రుణ మాఫీ చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది ఆగస్టు 15వ తేదీ వరకు రెండు లక్షల వరకు పంట రుణం తీసుకున్న రుణాలు మొత్తం మాపి చేయడం జరుగుతుందని రైతులకు తెలియజేయడం జరిగింది .మండల పరిధిలో లక్ష లోపు క్రాప్ లోను కలిగినటువంటి రైతులు 3527 మంది రైతులకు మొదటి విడతలో రుణమాఫీ జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి మల్లేశం తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొనడం జరిగింది




# సచివాలయంలో రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

## రుణమాఫీ పొందిన వివిధ జిల్లాల రైతులతో వీడియో కాన్పరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి..





మెదక్ మెజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రైతు వేదిక నుండి లో రైతు రుణ మాఫీ సంబరాల్లో పాల్గొన్న , జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, ఎల్డిఎం నరసింహమూర్తి అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నుండి పాల్గొన్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహా దారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు కె కేశవరావు , సీఎస్ శాంతి కుమారి,ఉన్నతాధికారులు..

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే...

## అనారోగ్య పాలు కాకుండా జీవనశైలి మార్చుకోవాలి

- బిపి షుగర్ తో అనేక సమస్యలు...
- మనిషిలో అత్యంత కీలకమైన భాగం మెదడు..
- నరాల వ్యాధి అధిక రక్తపోటు పై తీసుకోవలసిన జాగ్రత్తలు..
- నరాల నిపుణులతో నేటి దినపత్రిక సూర్య ఇంటర్వ్యూ....



సంగారెడ్డి మేజర్ న్యూస్ ; సంగారెడ్డి పట్టణం లోని సాహితీ హాస్పిటల్ లో 24 గంటలు అందుబాటులో వుంటు, చక్కటి వైద్య సేవలు అందిస్తున్న 'డాక్టర్ పవన్ కుమార్ పన్నేం', ఎమ్.డి, డి. ఎమ్, న్యూరాలజి (నిమ్స్), కన్సల్టెంట్ న్యూరో ఫిజిషియన్. 'న్యూరో' సంబంధిత ఆరోగ్య సమస్యల ముఖాముఖి కార్యక్రమం

1 ప్రశ్న. కొన్ని సందర్భాలలో అవగాహన లేకపోవడంతో తలెత్తె అనారోగ్య సమస్యలు ఎలాఉంటాయో...?, కంటి కి కనిపించే విధంగా, ఒక సామాన్య వ్యక్తి కి సైతం అర్థం చేసుకొనే సులువైన మార్గంలో తెలియచేయండి..

జవాబు.

ముఖ్యంగా మనిషికి నరాలకు సంబంధించిన సమస్యలు, పక్షవాతం, మూతి వొంకర, వెన్నుపూస నొప్పి, ఫీట్స్, మూర్ఛవ్యాధి, స్పృహ తప్పుట, కాళ్ళు చేతులు తిమ్మిర్లు, కాళ్ళు చేతులు మంటలు, మెడనొప్పులు, నడుము నొప్పులు, తలనొప్పి మైగ్రెన్, తలతిప్పుట, కండ్లు తిరగటం, కండరాల నొప్పులు, నరాల బలహీనత, కాళ్ళు చేతులు వొణుకుట, మెదడులో రక్తం గడ్డకట్టడం, మెదడు జ్వరం, నడకకు సంబంధిత సమస్యలు, నిద్రకు సంబంధిత సమస్యలు, మానసిక ఆందోళన, పిల్లలలో వచ్చు ఫిట్స్, ఆలోచన శక్తి తగ్గడం, మాట తడబడటం, పదాలను సరిగ్గా ఉచ్చరించలేకపోవడం, అడుగులు తడబడడం మొదలగు ఆరోగ్య సమస్యలను చెప్పుకొంటూ చాలా ఉంటాయి కాబట్టి పేషెంట్స్ 'న్యూరో ఫిజిషియన్' సంప్రదించాలి.

2.ప్రశ్న. న్యూరో ఫిజీషియన్ న్యూరో సర్జన్ కు తేడా ఏముంటుంది..

జవాబు..

న్యూరో ఫిజిషియన్/న్యూరాలజిస్ట్: అనే వైద్యుడు మెదడు, నాడీ వ్యవస్థ (మెదడు, వెన్నుపాము, నరాలు) యొక్క రుగ్మతలను, నాడీ వ్యవస్థను ప్రభావితం చేసే శరీర నిర్మాణ శాస్త్రం, పనితీరు వాటి పరిస్థితులు నిర్ధారించి, పూర్తి అవగాహనా ఉండి చికిత్స నిర్వహించే, విషయ పరిజ్ఞానం తో సామర్థ్యం కల్గి ఉంటాడు.

న్యూరోసర్జన్: న్యూరోసర్జన్లు సందర్శించే వ్యక్తులు తరచుగా న్యూరాలజిస్ట్లచే సిఫార్సు చేయబడిన వారుగా ఉంటారు, ఎందుకంటే న్యూరో సర్జన్లు మొత్తం నాడీ వ్యవస్థ మరియు సంబంధిత శరీర భాగాలపై శస్త్రచికిత్స చేస్తారు. పైన పేర్కొన్నట్టుగా, న్యూరో ఫిజిషియన్/న్యూరాలజిస్ట్/ నాడీ శస్త్రవైద్యుని యొక్క కీలక పాత్ర 'శస్త్రచికిత్సా విధానాల' పై ఒక దిశను నిర్దేశించే విదంగా ఉంటుంది. వారు పని చేయగల కొన్ని కేసులు? క్లిప్పింగ్, ఎండోవాస్కులర్ రిపేర్, డిస్క్ తొలగింపు, క్రానియోటమీ, నడుము పంక్చర్, అనూరిజం మరమ్మతు మొదలగు కేసులను సూచనప్రాయంగా తెలియచేసారు. న్యూరోసర్జరీ అనేది ఆధునిక వైద్యంలో అత్యంత అధునాతనమైన మరియు సవాలుగా ఉన్న ప్రాంతాలలో ఒకటి కాబట్టి, ప్లాస్టిక్ సర్జన్లు, ఆర్థోపెడిక్ సర్జన్లు, మాన్యువల్ థెరపిస్ట్‌లు, ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్‌లు మరియు ఇతరులు వంటి వివిధ రంగాలకు చెందిన నిపుణుల బృందం సహకారం కచ్చితంగా అవసరం ఉంటుందని చెప్పారు

3 ప్రశ్న.. ముఖ్యంగా గ్రామాల్లో ఉండే ప్రజలు అధిక రక్తపోటుతో పెరాల్సిస్ వచ్చే అవకాశం ఉంటుంది. వారు తీసుకునే జాగ్రత్తలు

జవాబు.. ముఖ్యంగా గ్రామాల్లో ఉండే ప్రజలు తెలియక అధిక రక్తపోటు వస్తే అక్కడనే ఉన్న అందుబాటులో ఉన్న ఆర్ఎంపీని సంప్రదిస్తారు. అతను అవగాహన లేకుండా చికిత్స చేస్తారు అది ప్రాణాల మీదికి వచ్చే ప్రమాదం ఉంటుంది. కనుక ఏ మనిషికైనా పెరాల్సిస్ వచ్చే అవకాశం ఉంటే గంట నుండి మూడు గంటలు వరకు ప్రాణ హామీ ఏమీ ఉండదు. అందుబాటులో ఉన్న న్యూరో ఫిజీషియన్ దగ్గరకు వస్తే జల్ది క్యూర్ అయ్యే అవకాశాలు ఉంటాయి మెదడులో ఫ్లాట్ అవ్వకుండా నివారణ చేపట్టొచ్చు..

4 .ప్రశ్న.. ముఖ్యంగా షుగర్ బిపి రాకుండా ప్రజలు ఏం చేయాలి..

జవాబు.. మానవాళి మ ను గడలో బిపి షుగర్ అనేది కొత్తేమీ కాదు. ముఖ్యంగా బీపీ షుగర్ వచ్చిన వారు కచ్చితంగా దానికి తగ్గట్టు ట్యాబ్లెట్ ఉపయోగించుకోవాలి. రాకుండా ఉండాలంటే మనం తినే ఆహారం టైం కు తినకపోవడం ఎక్కువ ఆలోచన చేయడం పరిమితికి మించి పనిచేయడం ఆల్కహాల్ ధూమపానం ఎటువంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..

ధ్యానము యోగా వాకింగ్ వంటివి చేసుకోవాలి అప్పుడే మనిషి ఆరోగ్యంగా సుఖంగా జీవిస్తాడు.

.న్యూరో సంబంధిత ఆరోగ్య సమస్యల కొరకై' సాహితీ హాస్పిటల్ లో ప్రతి ' శుక్రవారం ఉచితంగా డాక్టర్ కన్సల్టెన్సీ ఉంటుంది చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు.

# ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకునేది కాంగ్రెస్




రేగోడు సూర్య– మేజర్ న్యూస్: ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకునేది కాంగ్రెస్ పార్టీ ఒకటే అని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అన్నారు. రేగోడు మండలంలో గురువారం రైతు రుణమాఫీ సంబరాలను ప్రజాప్రతినిధులు, రైతుల తో కలసి ర్యాలీగా రైతు వేదిక వద్ద వరకు వెళ్లి అక్కడినుండి సంబరాలను ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతు రుణమాఫీ సంబరాలు చేసుకున్నారు. లింగంపల్లి రైతు వేదిక క్లస్టర్ లో సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేస్తున్న లైవ్ కార్యక్రమం వీక్షించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, తాజా మాజీ జెడ్పిటిసి యాదగిరి, మాజీ జెడ్పిటిసి రాజేందర్ పాటిల్, తాజా మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా ,మండల నాయకులు సాయిలు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి, పిఎసిఎస్ డైరెక్టర్ నాగేందర్ రావు కులకర్ణి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకరప్ప, మాజీ ఎంపీటీసీలు మన్నె నరేందర్, అనిత రామా గౌడ్ మాజీ సర్పంచ్లు మన్నే విజయభాస్కర్, సంగమేశ్వర్, నాయకులు తుల్జా రామ్ గౌడ్, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు కుమ్మరి ప్రభాకర్, శ్రీధర్ గుప్తా ఫాజిల్ మల్లికార్జున్, కృష్ణమూర్తి యాదవ్ ,లతీఫ్, విరప్ప, ఏవో జావిద్ తదితరులు పాల్గొన్నారు



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



మద్దూర్ దూల్మిట్ట మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన అప్పీసు బాలమ్మ (65) గురువారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలికి భర్త కుమారుడు కుమార్తె ఉన్నారు. మృతురాలి కుటుంబాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు పరామర్శించారు. అనంతరం దహన సంస్కారాలకోసం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్లు బండి శ్రీనివాస్ గౌడ్, ఎడవెల్లి చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక ఉపేందర్, ఇమ్మడి పురుషోత్తం రెడ్డి బాపురాజు మాధవరెడ్డి ఇమ్మడి మధుసూదన్ రెడ్డి, గందే రాజు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించిన

## జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాలు ద్వారా ప్రజల సమస్యలను వివరించడానికి మరియు పరిష్కారానికై ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని నేషనల్ ఇన్ఫర్మేషన్ కార్యాలయంలో(ఎన్ ఐసి) ఏర్పాటుచేసిన ప్రజాపాలన సేవ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లాలో 23 మండల కేంద్రాల్లో 5 మున్సిపాలిటీలతో పాటు కలెక్టరేట్ లో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎల్లప్పుడూ కార్యాలయ సమయవేళల్లో ప్రజలకు గ్యారంటీ లపైన ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ కేంద్రానికి విచ్చేసి పరిష్కరించుకోవాలని జిల్లా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవకీదేవి, ఈడిఎం ఆనంద్, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యద్భుతంగా ఆశాడి అన్నదానం

## ప్రారంభించి అనుగ్రహ భాషణం చేసిన మాధవానంద సరస్వతి స్వామి



మర్కుక్ మేజర్ న్యూస్: మండలంలోని బావా నంద పూర్ శివారులో గల పాండురంగ ఆశ్రమంలో ఆశాడీ ఉత్సవాల్లో చివరిరోజైనా గురువారం ఉదయం ఎనిమిదిన్నర గంటలకు శ్రీ గురు మద నానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి కొబ్బరికాయ కొట్టి సాధ మంటపంలో మహా అన్నదానాన్ని ప్రారంభించారు. అనంతరం స్వామివారి అనుగ్రహ భాషణం చేస్తూ.. నాదం సాదం ఇక్కడ ముఖ్యమైనవని భుజించేముందు భగవంతుని భజన ఎంతో ముఖ్యమని.. ప్రతి ఒక్కరూ భగవత్ ప్రసాద బుద్ధితో ఆహారాన్ని స్వీకరించాలని ఉద్బోదించారు. స్వామిస్వయంగా ఆలయ మండపంపై భజన చేస్తూ భక్తులను భావానందంలో

ఓలలాడించారు. బుధవారం ఏకాదశి సందర్భంగా జాగారం చేసిన భక్తులు గురువారం తెల్లవారుజామునే స్నానాలు ముగించుకొని పాండురంగని దర్శనం చేసుకున్నారు. నూతనంగా నిర్మించిన సాధమంటపంలో వరుస క్రమంలో బంతులు గా కూర్చొని అన్నప్రసాదాన్ని ఆరగించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరంతరాయంగా అన్నదానం కొనసాగుతూనే ఉంది. ఆలయంలో దర్శనానికి అర కిలోమీటర్ పైగా భక్తులు బారులు తీరారు. సాయంత్రం వరకు ఆలయ ప్రాంగణం అంతా భజనలతో మార్మోగింది. 93వ ఆశాడి ఉత్సవాలు నూతన సాధ మంటపం ప్రత్యేకతగా విజయవంతంగా కొనసాగాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పంతులు భజన భక్తులుతదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమమే లక్ష్యంగాజిల్లాలో రుణమాఫీ కార్యక్రమం

## అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ: జిల్లా కలెక్టర్

రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, ఎల్డీఎం నరసింహమూర్తి గురువారం కౌడిపల్లి మండలం కేంద్రంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు ఎల్డీఎం నరసింహమూర్తి సంబంధిత ప్రజా ప్రతినిధులు రైతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు జిల్లాలలోని రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి రుణమాఫీపై రైతుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మొదటి విడత కింద మన జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న 45,882 మంది రైతుల కుటుంబాలకు సంబందించిన 48,864 రుణం పొందిన ఎకౌంటు లలో 241.82 కోట్ల రూపాయల రుణాల సోమ్మును ప్రభుత్వం ఈ రోజు జమ చేస్తుందని, సంబంధిత రైతులకు రైతు రుణమాఫీ సొమ్ము చేరేలా బ్యాంకులు వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని తెలిపారు.

మొదటి విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష రూపాయలు లోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాలో డబ్బు జమ అవుతుందని తెలిపారు. రైతులకు రైతు రుణమాఫీలో ఇబ్బందులు ఎదురవకుండా గ్రీవెన్స్ సెల్ సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రైతును రాజును చేయడమే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని పగడ్బందీగా అమలు చేస్తున్నారని తెలిపారు. -రైతు రుణమాఫీ రైతులకు పండగ లాంటిదని, రైతులకు రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం గొప్పనిర్ణయం తీసుకుందని అన్నారు. మొదటి విడతలో ఒక లక్ష రూపాయలు రుణమాఫీ రైతు ఖాతాలో జమ అవుతుందని అన్నారు. మీ రుణం జీరో అవుతుందనీ అన్నారు. రైతులు రుణమాఫీ కాలేదని అధైర్య పడవద్దని విడతల వారిగా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. వర్షాలు కురుస్తున్నందున సాగు కొరకు రైతులు రుణాల కోసం రెన్యువల్ చేసుకోవాలన్నారు. రైతులకు ఏమన్నా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి జిల్లావ్యవసాయ, మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. రైతులకు ఇంత పెద్ద మొత్తంలో రుణమాఫీ చేయడం పట్ల రైతుల ఆనందానికి అవధులు లేవని చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్, లీడ్ బ్యాంకు మేనేజర్ నరసింహమూర్తి ఆదర్శ రైతు రామకృష్ణ గౌడ్ సంబంధిత ప్రజా ప్రతినిధులు వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరస్తులతో అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై పరశురాం

మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : రుణమాఫీ విషయంలో ఎలాంటి మెసేజ్లు ఫైల్స్ ఓపెన్ చేయరాదని స్థానిక ఎస్సై పరశురాం గురువారం రోజున తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. రైతు రుణ మాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకుకు వెళ్లి బ్యాంకు అధికారులతో చర్చించుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్థులు ఎదో బ్యాంకు పేరిట వాట్సాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు మరియు పిక్చర్ బ్యాంకు లోగో తో వాట్స్ యాప్ లో ఏపికె ఫైల్స్ పంపిస్తున్నారనీ, దీన్ని ప్రెస్ చేస్తే చేసిన వారి వాట్సప్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుందన్నారు. అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మరియు ప్రతి గ్రూప్ నకు మెసేజ్ వెళ్ళున్నదనీ, దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే/ఫోన్ పే మరియు యూపీఐ ద్వారా డబ్బులు దోచేస్తారనీ తెలిపారు. ట్రెండింగ్ లో వున్న టాపిక్(ఋణ మాఫీ) ద్వారా ఏపీకే ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారనీ



అన్నారు. ఏదయినా ఏపికె ఫైల్స్ వస్తే ఎవరూ ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదన్నారు. వాట్స్ యాప్ పనిచేయకుంటే వెంటనే తరిగి రిఇన్స్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ లో రిపోర్ట్ చెయ్యాలన్నారు.

ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చేయాలని సూచించారు.

# డీఎస్సీ పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు

## సిపి అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : డీఎస్సీ పరీక్షలు జిల్లా కేంద్రంలోని

ఇందూర్ ఇంజనీరింగ్ కాలేజ్ పొన్నాల గ్రామ శివారు,వెరిటస్ అండ్ వర్చస్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రైవేట్,ఆర్టిఓ ఆఫీస్ కరీంనగర్ రోడ్డు, పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ఎస్ఎస్-2023 సెక్షన్ విధించబడినదని సిపి అనురాధ గురువారం రోజున పత్రికా ప్రకటన లో తెలిపారు. ఈ నెల 18 నుండి ఆగస్టు 05 వరకు ఉదయం 06:00 నుండి సాయంత్రం 6:00 గం: వరకు అమల్లో ఉంటుందన్నారు. పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు




గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగు తుందన్నారు,

పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

డీఎస్సీ పరీక్షలు రాసే అభ్యర్థులు సరియైన సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకొని మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

# రుణమాఫీలో హుస్నాబాద్‌కి ద్వితీయ స్థానం

హుస్నాబాద్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీని గురువారం అమలు చేసింది. లక్ష రూపాయల లోపు ఉన్నవారికి రుణమాఫీ చేసిన దానిలో రాష్ట్రంలోనే హుస్నాబాద్ ద్వితీయ స్థానంలో నిలిచింది. లక్ష రూపాయలు రుణమాఫీ అమలు అయినా వాటిలో హుస్నాబాద్ నియోజకవర్గంలో 18,907 ఖాతాలల్లో 18,101 కుటుంబాలకు 106 కోట్ల 74 లక్షల రూపాయలు రుణమాఫీ చేశారు. రుణమాఫీతో సంబరాలు జరుపుకుంటున్న రైతులందరికీ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు.

# రుణమాఫీపై రైతులు సంబురాలు



అల్లాదుర్గం, మేజర్ న్యూస్: ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ నిధులు విడుదల చేసిన సందర్భంగా.. గురువారం వ్యవసాయ శాఖ అధికారులు మండల పరిధిలోని చేవెళ్ల గ్రామంలో రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేషారెడ్డి ఆధ్వర్యంలో ఎడ్ల బండ్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రైతులందరికీ ఆగస్టు 15 లోపు ఏకకాలంలో రుణమాఫీ అమలు చేస్తుందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని కరుణ, మండల వ్యవసాయ అధికారి రాజేష్, తాసిల్దార్ సతీష్, ఎంపీడీవో శంకర్, నాయకులు నరసింహారెడ్డి, బాల కిషన్, బలరాం, మహేష్, జైపాల్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

## అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షలు రుణమాఫీ మండల వ్యవసాయ అధికారి గంగ మల్లు




తూప్రాన్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకం తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి రైతు వేదికలో గురువారం అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ మాఫీ చేయడంతోనే రైతులు ఆనందం వ్యక్తం చేశారు,

అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఏ ఈ ఓ లు సింధు, సంతోష్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మామిల్ల జ్యోతి కృష్ణ, కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్, రైతు సమన్వయకర్త సురేందర్ రెడ్డి, గ్రామంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించారు, పండుగలగా స్వీట్లు రైతులు సంతోషంతోని తినిపించుకున్నారు, ఈ కార్యక్రమంలో రైతుల పెద్ద ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రి సందేశాన్ని విని చప్పట్లతోని ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు,

# అన్నదాతకు అండగా కాంగ్రెస్

## -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్
## -రైతు రుణమాఫీ పై కాంగ్రెస్ నాయకుల సంబురాలు



బెజ్జంకి,సూర్యన్యూస్: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షలు రుణమాఫీకి శ్రీకారం చుట్టి అన్నదాతలకు అండగా నిలిచిందని.ఈ చారిత్రాత్మక నిర్ణయంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ అన్నారు.అనంతరం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో రైతులకు రుణమాఫీ చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టి తెలంగాణ రైతుల కళ్ళలో ఆనందం నింపడం హర్షనీయమన్నారు.గురువారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలుకు శ్రీకారం చుట్టడంతో కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రంలోని ప్రధాన రోడ్లపై రైతు ఎడ్లబండ్లతో రైతు వేదిక ఆవరణం వరకు భారీ ర్యాలీ నిర్వహించి సంబురాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో యూత్ రాష్ట్ర కార్యదర్శి పులి కృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య,కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిచిలువేరు శ్రీనివాస్ రెడ్డి,మంకాళి ప్రవీణ్, గూడెల్లి శ్రీకాంత్,మిట్టపెల్లి చెన్నారెడ్డి,రావుల నర్సయ్య,పులి రమేష్ కాంగ్రెస్ శ్రేణులు,ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

### రైతు వేదికలో సీఎం ప్రసంగం వీక్షణ..

అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలో మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణంలో మండల వ్యవసాయ అధికారి సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలంలోని ఆయా గ్రామాల రైతులు వీక్షించారు.ఏఈఓలు మౌనిక,రేణుక శ్రీ,రచన,శ్వేతా,సాయిచరణ్,భరత్,సాయి శంకర్ హాజరయ్యారు.



# రైతులకు భరోసా కాంగ్రెస్ పార్టీ

## – ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

రైతు బాంధవుడు రైతన్నలకు స్నేహితుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి



మర్కుక్ మేజర్ న్యూస్: మర్కుక్ మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య డిసిసి ఉపాధ్యక్షులు బొబ్బూరి మల్లేశం గౌడ్ ఏవో నాగేందర్ రెడ్డి, రైతులుకాంగ్రెస్ నాయకులురేవంత్ రెడ్డి చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు లక్షల రైతు రుణమాఫీ అమలు చేసిన సందర్భంగా తెలంగాణ రైతాంగ సమాజానికి ఎంతో మేలు చేకూర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యారెంటీలో ఇది ఒక అంశమన్నారు. ప్రతి పేద రైతులకు ఉన్నటువంటి రెండు లక్షల రుణము తీరుతుందని ప్రభుత్వ ఫలాల గురించి పథకాల గురించి రేవంత్ రెడ్డి అవలంబిస్తున్న సంక్షేమ పథకాలకు ఎంతోమంది రైతులు రుణపడి ఉంటారు అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# వేతనాలు చెల్లించాలని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేసిన కార్మికులు

## వివిన్ పరిశ్రమ యజమాన్యంపై కార్మికుల ఆగ్రహం




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామికవాడలోని వివిన్ పరిశ్రమ యజమాన్యం కార్మికులను ఇవ్వాల్సిన వేతనాలను సకాలంలో ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని పరిశ్రమ కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు గురువారం పరిశ్రమలోని ప్లాంట్ పైకెక్కి వెంటనే వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. పరిశ్రమలో పనిచేసే 300 మంది కార్మికులకు గత ఎనిమిది నెలలుగా యాజమాన్యం వేతనాలను ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని పలువురు కార్మికులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వేతనాలు అందక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమ యజమాన్యం వెంటనే వేతనాలను చెల్లించకుంటే ఆత్మహత్యకు పాల్పడతామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఏజమాన్యంతో మాట్లాడి కార్మికులను శాంతింపజేశారు.కాగా పరిశ్రమ తీవ్ర నష్టాల్లో ఉందని కార్మికులకు వేతనాలు చెల్లించలేని పరిస్థితి నెలకొందని యజమాన్యం పేర్కొంది. తమ వేతనాలు చెల్లించే వరకు ఉపేక్షించేది లేదని కార్మికులు తెగేసి చెప్పారు. కార్యక్రమంలో పరిశ్రమ కార్మికులు స్థానికులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా కాంగ్రెస్

## -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్
## -రైతు రుణమాఫీ పై కాంగ్రెస్ నాయకుల సంబురాలు






బెజ్జంకి,సూర్యన్యూస్: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షలు రుణమాఫీకి శ్రీకారం చుట్టి అన్నదాతలకు అండగా నిలిచిందని.ఈ చారిత్రాత్మక నిర్ణయంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ అన్నారు.అనంతరం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో రైతులకు రుణమాఫీ చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టి తెలంగాణ రైతుల కళ్ళలో ఆనందం నింపడం హర్షనీయమన్నారు.గురువారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలుకు శ్రీకారం చుట్టడంతో కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రంలోని ప్రధాన రోడ్లపై రైతు ఎడ్లబండ్లతో రైతు వేదిక ఆవరణం వరకు భారీ ర్యాలీ నిర్వహించి సంబురాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో యూత్ రాష్ట్ర కార్యదర్శి పులి కృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య,కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిచిలువేరు శ్రీనివాస్ రెడ్డి,మంకాళి ప్రవీణ్, గూడెల్లి శ్రీకాంత్,మిట్టపెల్లి చెన్నారెడ్డి,రావుల నర్సయ్య,పులి రమేష్ కాంగ్రెస్ శ్రేణులు,ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

### రైతు వేదికలో సీఎం ప్రసంగం వీక్షణ..

అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలో మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణంలో మండల వ్యవసాయ అధికారి సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలంలోని ఆయా గ్రామాల రైతులు వీక్షించారు.ఏఈఓలు మౌనిక,రేణుక శ్రీ,రచన,శ్వేతా, సాయి చరణ్,భరత్,సాయి శంకర్ హాజరయ్యారు.

# రైతు వేదిక వద్ద రుణమాఫీ సంబరాలు



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ రైతు వేదిక శిబిరంలో గురువారం రుణమాఫీ సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు మాట్లాడుతున్న కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు అధికారులు కాంగ్రెస్ నాయకులు వీక్షించారు. లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేసిన సందర్భంగా అనంతరం రైతు వేదిక వద్ద కేక్ కట్ చేశారు. టపాసులు కాలుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర మంత్రుల చిత్రపటాలకు రైతులు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు చిత్తారి రవీందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బంక చందు, జేఏసీ నాయకులు లక్ష్మారెడ్డి, ప్రొఫెసర్ వీరన్న నాయక్, మేకల వీరన్న యాదవ్, కౌన్సిలర్లు చిత్తారి పద్మ, భూక్య సరోజన, కాంగ్రెస్ నాయకులు కర్ణకంటి మంజులారెడ్డి, బూరుగు కృష్ణస్వామి, వెన్నరాజు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వానరానికి దాన సంస్కారాలు చేసిన మద్దూర్ పోలీసులు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ మండలంలోని లద్నూర్ గ్రామ శివారులో గురువారం ఓ వాహనం ఢీకొట్టగా వానరం మృతి చెందింది. అటుగా వెళుతున్న మద్దూరు పోలీసులు రోడ్డుపై పడి ఉన్న వానరాన్ని చూసి కానిస్టేబుల్ రత్నపరశు సురేష్ లతో కలిసి ఏఎస్ఐ జగదీశ్వర్ రోడ్డు పక్కన గుంత తీసి వానరానికి దాన సంస్కారాలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రత్నపర్శు సురేష్ గ్రామస్తులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.